



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 31 ఎడిటర్ : పాలగోని రాజేష్ శనివారం 29 -03-2025 పేజీలు : 8 వెల : 4-00


## అత్యంత శక్తిమంతమైన జాబితాలో రేవంత్‌రెడ్డి

- ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాబితా-2025లో నిరుటితో పోలిస్తే
- 11 స్థానాలు పైకి చేరుకున్న ముఖ్యమంత్రి
- విధానపరమైన కీలక నిర్ణయాలతోనే గుర్తింపు!
- అగ్రస్థానంలో ప్రధాని నరేంద్ర మోదీ.. 9వ స్థానంలో రాహుల్
- ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుకు 14వ స్థానం



వివరాలు 2లో

## ఓలెక్ట్రా సంస్థతో కలిసి పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధత

- 2022-23లోనే ఆ సంస్థతో చర్చలు జరిపాం
- నాడు అడ్డంకిగా నిలిచిన చైనాతో విదేశాంగ విధానం
- నేడు అవరోధాలు తొలిగి పెట్టుబడులు రావడం సంతోషకరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి



హైదరాబాద్, **సాయి సూర్య** : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన కృషి, అనుసరించిన విధానాల ఫలితంగానే ఎలక్ట్రిక్ వాహన దిగ్గజ కంపెనీ బీవైడీ తెలంగాణకు వస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు బీవైడీ అంగీకరించిందని గుర్తుచేశారు. ఇప్పుడు భారీ పెట్టుబడితో తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు బీవైడీ సంస్థ ముందుకు రావడంపై సంతోషం వ్యక్తంచేస్తూ శుక్రవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుమారు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి తెలంగాణలో పెట్టాలని బీవైడీ సంస్థతో 2022-23లో పలుమార్లు చర్చలు జరిపామని తెలిపారు. అయితే, ఇటీవల భారత ప్రభుత్వం సరళీకృత విధానాన్ని అనుసరించడంతో ఈ పెట్టుబడి తిరిగి తెలంగాణకు రావడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఫార్ములా-ఈ రేస్‌పై చేస్తున్న విమర్శలను కేటీఆర్ ప్రస్తావించారు. ఫార్ములా-ఈ రేస్‌ను కేవలం రేస్‌గానే చూడకూడదని, తెలంగాణ మొబిలిటీవ్యాలీ కార్యక్రమంలో భాగంగా సమగ్ర ప్రణాళికతో దీనిని నిర్వహించామని వివరించారు. దేశ ఎలక్ట్రిక్ వాహన రంగంలో తెలంగాణను కేంద్ర స్థానంగా మార్చాలనే లక్ష్యంతో అనేక అంశాలతో కూడిన, పకా ప్రణాళిక ప్రకారం పనిచేశామని తెలిపారు. అందులో భాగంగానే వినూత్నమైన ఈవీ పాలసీ, ఈవీ సమ్మిట్, తెలంగాణ మొబిలిటీ వ్యాలీ ఏర్పాటు, ఫార్ములా-ఈ నిర్వహణ వంటి అనేక కార్యక్రమాలను చేపట్టామని పేర్కొన్నారు.

# మయన్మార్, బ్యాంకాక్‌లో భారీ భూకంపం

- మయన్మార్, బ్యాంకాక్‌లను వణికించిన భూకంపం
- రిక్టర్ స్కేల్‌పై 7.7, 6.8 తీవ్రతతో వరుస ప్రకంపనలు
- కుప్పకూలిన పలు భవనాలు.. పరుగులు తీసిన ప్రజలు
- మృతుల సంఖ్య వేలల్లో ఉండవచ్చునని సమాచారం
- రెండు దేశాల్లో అత్యవసర స్థితి ప్రకటించిన ప్రభుత్వాలు
- సుమారు 150 మంది పౌరుల దుర్మరణం..730 మందికి పైగా గాయాలు



న్యూఢిల్లీ: **సాయి సూర్య** మయన్మార్, దాని పొరుగున వున్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌ను భారీ భూకంపాలు వణికించాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7, 6.8 తీవ్రతతో శుక్రవారం మధ్యాహ్నం రెండుసార్లు వెంటవెంటనే ప్రకంపనలు సంభవించాయి. ఈ ఘటనల్లో సుమారు 150 మంది మరణించగా, 730 మందికిపైగా గాయపడ్డారని మయన్మార్ అధికారిక మీడియా ఎంఆర్‌టీవీ వెల్లడించింది. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చునని భావిస్తున్నారు. దీంతో మయన్మార్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. సాగింగ్ నగర వాయువ్యంలో 16 కి.మీ దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్టు యూఎస్ జియలాజికల్ సర్వే అధికారులు గుర్తించారు. భూకంపం కారణంగా

మిగతా 2లో

## రాష్ట్రానికి అదనప కేంద్ర నిధులు మంజూరుకు విజ్ఞప్తి



ఢిల్లీ, **సాయి సూర్య**జాతీయ ఆరోగ్య మిషన్, ఇతర పథకాల కింద రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయిం చాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ తో శుక్రవారం సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమెకు ఈ విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద పునఃకేటాయింపులు జరిపే తరుణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ ప్రతిపాదనను కేంద్రం ముందుంచారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.800 కోట్ల మేరకు పునఃకేటాయింపుల కింద అదనపు నిధుల్ని కోరింది.

## అర్హులందరికీ కార్డులు..సన్నబియ్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి



నల్లగొండ,**సాయి సూర్య** అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం ఆందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నాం. కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే బియ్యం ఇస్తాం. రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు- ఖర్చు చేస్తున్నాయని ఉత్తమ్ తెలిపారు. ఇప్పటికే కార్డుకు అర్హుల జాబితా సిద్ధం అయ్యిందన్నారు.



## చరిత్రలో నిలిచిపోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభ

**బిఆర్ఎస్ నేతలు వినోద్ తదితరుల వెల్లడి**

హన్మకొండసాయి సూర్యహనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని మాజీ ఎంపి వినోద్ కుమా÷- అన్నారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 29
మార్చి 2025

# అత్యంత శక్తిమంతమైన జాబితాలో రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 28 రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేశంలోని అత్యంత శక్తిమంతమైన వ్యక్తుల జాబితాలో తన స్థానాన్ని మెరుగుపర్చుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి ఏకంగా 11 స్థానాలు ఎగబాకారు. దేశంలోని వివిధ రంగాల్లో అత్యంత శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్–2025' జాబితాను విడుదల చేసింది. ఇందులో సీఎం రేవంత్‌రెడ్డికి 28వ స్థానం దక్కింది. గత ఏడాది ఈ జాబితాలో ఆయన 39వ స్థానంలో నిలిచారు. జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలిచారు. నిరుడూ ఆయన నంబర్ వన్‌గానే ఉన్నారు. రెండో స్థానంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మూడో స్థానంలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ నిలిచారు. తర్వాత (పది స్థానాల్లో) వరసగా ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ ఉన్నారు. 100 మంది జాబితాలో దేశంలోని రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఉన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్ర భుత్వం ఏర్పాటైన తర్వాత పాలనలో తీసుకొచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలతో సీఎం రేవంత్‌రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో దేశ రాజకీయాల్లో చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాల తో ఆయన ర్యాంకు ఈ సారి బాగా మెరుగుపడింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యాలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్‌ను కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. ఇక ఈ జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు 14 స్థానంలో నిలిచారు. ఆయనకు ఈ ఏడాది కొత్తగా జాబితాలో చోటు దక్కడం గమనార్హం. ఈ సారి సినీ నటుడు అల్లు అర్జున్‌కూ చోటు దక్కింది. ఆయన 92వ స్థానంలో నిలిచారు.

విధానపరమైన నిర్ణయాలతో..

రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రో ల్ బంకులు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్ల నియామకం వంటి అనేక నిర్ణయాలు రేవంత్‌రెడ్డికి ఆదరణ పెరగడానికి కారణమయ్యాయి. కాగా, పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే అత్యంత శక్తిమంతుల జాబితా–2025లో సీఎం రేవంత్ 28వ స్థానంలో నిలిచారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపు తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి బాధ్యతను మరింత పెంచినట్లయిందని పేర్కొన్నారు

# ఆర్‌ఎస్‌ఎస్?పై విరుచుకుపడ్డ ఎంపీ అసదుద్దీన్.. ఆయన ఏమన్నారంటే..

– ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో దేశానికి ముప్పు
– మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్: భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీఆరోపించారు. దేశంలో హిందువులతో ముస్లింలకు కానీ.. ముస్లింలతో హిందువులకు కాని ఎలాంటి ముప్పు లేదని.. కేవలం ఆర్‌ఎసఎస్ భావజాలాన్ని అమలుచేస్తోన్న బీజేపీ, నరేంద్ర మోదీ, యూపీ సీఎం యోగిల నుంచే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.పవిత్ర రంజాన్ మాసం చివరి శుక్రవారం జుమ్మాతుల్ విదా ప్రార్థనల అనంతరం ఫతే దర్వాజా వజీర్ అలీ మసీదులో ఏర్పాటు చేసిన యౌముల్ ఖురాన్ కార్యక్రమంలో అసదుద్దీన్ ఒవైసీ ప్రసంగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టిందని విమర్శించారు. బీజేపీ మోదీ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన చంద్రబాబు నాయుడు(తెలుగుదేశం), నీతీషకుమార్(జేడీయూచిరాగ్ పాశ్వాన్(ఎల్‌జేపీ–రాం విలాస్ పాశ్వాన్), జయంత్‌చౌదరి(ఆర్ఎల్‌డీ)లను భారతీయ ముస్లింలు విశ్వసించరని స్పష్టం చేశారు.

ముస్లింల గుండెలకు తుపాకీ ఎక్కు పెట్టినట్టుగా మారిన వక్ఫ్ సవరణ చట్టానికి మద్దతు ఇచ్చి, వారి ఆస్తులను లాక్కునేందుకు మద్దతు ఇచ్చిన పార్టీల నేతలను ముస్లింలు ఎప్పటికీ క్షమించరని అన్నారు. దేవాలయాల ట్రస్ట్ బోర్డులో హిందువులు, గురుద్వారా బోర్డుల్లో సిక్కులు



మాత్రమే సభ్యులుగా ఉండాలనే నిబంధనలు అమలు చేస్తున్న నేపథ్యంలో వక్ఫ్‌బోర్డుల్లో ముస్లిమేతరుల ప్రమేయాన్ని ఎలా అంగీకరిస్తారని ఒవైసీ ప్రశ్నించారు.

# మయన్మార్ రాజధాని నేపిడా అతలాకుతలం

(మొదటి పేజి (తరువాయి)

కొనసాగిస్తున్నారు. నేపిడాలో క్షతగాత్రులకు చికిత్స చేస్తున్న ఆసుపత్రిని మిలటరీ చీఫ్ మిన్ ఆంగ్ లయాంగ్ సందర్శించారు. శుక్రవారం ఉదయం మయన్మార్, థాయ్‌ల్యాండ్ సహా చైనా, భారత్, వియత్నాం తూర్పు ఆసియా దేశాల్లో 7.7, 6.4 తీవ్రతతో రెండు భూకంపాలొచ్చాయి. ఫలితంగా థాయ్‌ల్యాండ్, మయన్మార్‌లో భారీగా ఆస్తినష్టం సంభవించిది. మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. మాండలే అనే ప్రదేశంలో మసీదు కూలి దాదాపు 20 మంది చనిపోగా.. టవుంగూలో పునరావాస కేంద్రం ధ్వంసమై మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఆ దేశ స్టాక్ ఎక్స్ఛేంజి కార్యకలాపాలను సస్పెండ్ చేశారు. దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ఇక తొలిసారి ప్రకంపనలు రాగానే బ్యాంకాక్‌లో మెట్రో సేవలను నిలిపివేశారు. దీంతో భారీ ప్రమాదం తప్పింది. రెండోసారి ప్రకంపనలకు ఏకాంగా మెట్రో రైళ్లు కూడా ఊగిపోయాయి. చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో కూడా తీవ్ర స్థాయిలోనే భూకంపం వచ్చింది. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు–చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.అంతర్జాతీయ సమాజం సాయం అందించాలని మయన్మార్‌లోని సైనిక పాలకులు కోరారు. దేశ వ్యాప్తంగా అత్యవసర పరిస్థితి ప్రకటించింది. భూకంపం కారణంగా బ్యాంకాక్‌లో ఇద్దరు చనిపోయారు. నగరంలో కుప్పకూలిన 30 అంతస్తుల భారీ భవనం కింద 43 మంది చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల కోసం దీనిని నిర్మిస్తున్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలి బిఆర్ఎస్ రజతోత్సవ సభ



రజతోత్సవ సభ కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్‌ఎస్‌దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్‌ఎస్‌పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు. మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు. కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు– పూర్తి చేశామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్‌ఎస్ 25 వసంతాల పండుగను వరంగల్‌లో జరపడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వసతులు అందించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఈ సభ కోసం విశాల స్థలాన్ని కేటాయించామని, సభ నిర్వహణ కోసం రైతులు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు–చేసుకుంటాయని నేతలు అభిప్రాయపడ్డారు.

# ఓలెక్ట్రా సంస్థతో కలిసి పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధత

గతంలో ఈవీ విధానాన్ని తీసుకొచ్చి, ఎలక్ట్రిక్ వాహన రంగంతోపాటు వాటి అనుబంధ రంగాల్లో కూడా పెట్టుబడులను ఆకర్షించే ఉద్దేశంతో ఫార్ములా–ఈ రేస్‌ను నిర్వహించామని, దాని ఫలితమే ఈ బీవైడీ పెట్టుబడి అని తెలియజేశారు.

కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'.. నేడు అ'భాగ్యనగరం'పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'గా మారితే, 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అది అ'భాగ్యనగరం'గా తయారైందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు విమర్శించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో ఇండ్ల కొనుగోళ్లు బాగా తగ్గాయని దుయ్యబట్టారు. పేదల ఇండ్ల మీదకు బుల్డోజర్లను పంపి, పెద్దల ఆస్తులతో సెటిల్‌మెంట్లు చేసుకుంటున్నారని మండిపడ్డారు. మూసీ, హైడ్రా పేరుతో కాంగ్రెస్ గద్దలు మూటలు కడుతున్నారని, అమ్మకాలు జరుగక రియల్టర్లు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే, అన్నదాతల మాదరిగానే అమాయక రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లో గత త్రైమాసికంలో ఇండ్ల విక్రయాలు 49%, ఆఫీస్ లీజ్ 41 శాతానికి పడిపోయిందని వివరించారు. ఇలాంటి పరిస్థితులతో రియల్‌ఎస్టేట్ ధమాలైందని, ఇన్‌ఫ్రా రంగం సజీవ సమాధి అయిందని విమర్శించారు. 'కూల్చడం కాదు.. కట్టడం నేర్చుకోవాలి. అబద్ధాలు చెప్పడం కాదు.. అభివృద్ధి చేయడం నేర్చుకోవాలి' అని ఎక్స్ వేదికగా హితవు పలికారు.

# మయన్మార్, బ్యాంకాక్‌లో భారీ భూకంపం

(మొదటి పేజి (తరువాయి)

మయన్మార్ రాజధాని నేపిడాలో 1000 పడకల దవాఖాన కుప్ప కూలిపోయింది. పేరు పెట్టని ఈ దవాఖానలో మృతుల సంఖ్య అధికంగా ఉండవచ్చునని భావిస్తున్నారు. అలాగే మండాలేలో భక్తులు ప్రార్థనల్లో ఉండగా ఒక మసీదు కూలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించారు. భూకంప ప్రకంపనలు పొరుగునే ఉన్న ఉత్తర థాయ్‌లాండ్‌కు కూడా వ్యాపించడంతో బ్యాంకాక్‌లోని కొన్ని మెట్రో, రైలు సర్వీసులను నిలిపివేశారు. థాయ్‌లాండ్ ప్రధాని షినవత్రా బ్యాంకాక్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. భూకంపం కారణంగా బ్యాంకాక్, ఇతర నగరాల్లోని భవనాలు వణికిన దృశ్యాలు భయోత్పాతం కలిగించాయి. చాలాచోట్ల ప్రజలు భయంతో వీధుల్లో పరుగులు తీశారు. వందలాది మంది ఇంకా వీధుల్లోనే ఉండి, ఇళ్లలోకి వెళ్లడానికి భయపడుతున్నారు. బ్యాంకాక్‌లోని చుత్‌చాక్ పరిసరాలలో నిర్మాణంలో ఉన్న 30 అంతస్తుల భవనం నిలువునా కూలిపోయింది.ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, 78 మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు.ఎత్తయిన



భవనాల నుంచి, చెరువుల నుంచి నీరు పొంగిపొర్లింది. థాయ్‌లాం డ్‌లోని భారతీయులకు ం66 618819218 నెంబర్‌తో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసిన ట్టు భారత ఎంబసీ తెలిపింది. కాగా, మయన్మార్‌లో ఇర్వాడి నదిపై ఉన్న ఒక పాత బ్రిడ్జితో పాటు, కొన్ని నివాస భవనాలు కూలిపోయాయి. మండలే లోని విమానా్ర శయం బాగా దెబ్బతింది. తాంగ్యీ నగరంలోని ఒక ఆశ్రమం, థాయ్‌లాండ్ లోని షాన్ రాష్ట్రం దెబ్బతిన్నాయి.విధానపరమైన నిర్ణయాలతో..

రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రో ల్ బంకులు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్ల నియామకం వంటి అనేక నిర్ణయాలు రేవంత్‌రెడ్డికి ఆదరణ పెరగడానికి కారణమయ్యాయి. కాగా, పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే అత్యంత శక్తిమంతుల జాబితా–2025లో సీఎం రేవంత్ 28వ స్థానంలో నిలిచారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపు తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి బాధ్యతను మరింత పెంచినట్లయిందని పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బిసి వద్ద కొనసాగుతున్న సహాయకచర్యలు

నాగర్‌కర్నూల్,మార్చి28 నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సొరంగం లోపల జరుగుతున్న సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరాయంగా పనిచేస్తున్న సహాయక బృందాల సహాయక చర్యలపై అభినందిస్తూ, రెట్టింపు వేగంతో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారీ కేడింగ్ చేసినట్లు–, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యవేక్షణ



జరుపుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు–, తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న స్టీల్‌ను తొలగిస్తూ, ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు– వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో –ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు, సహాయక బృందాలు పూర్తిస్థాయిలో చర్యలు వేగవంతం చేస్తున్నాయన్నారు. ప్రమాద ప్రదేశం సమీపంలో ఉన్న పెద్దపెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, టీ–బీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్‌తో కట్ చేస్తూ వాటి భాగాలను లోకో –ట్రైన్ ద్వారా బయటకు తీసుకువస్తున్నట్లు– తెలిపారు. తవ్వకాల ద్వారా తీస్తున్న మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు–, ప్రమాద ప్రదేశ సమీపం వరకు కన్వేయర్ బెల్ట్‌ను పొడిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి కిరణ్ కుమార్, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, జీఎస్ఐ అధికారి పంకజ్ తిరుగున్, హైడ్రా అధికారి యజ్ఞ నారాయణ, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కమెడియన్ కమ్రాకు ఊరట

## ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు



చెన్నై,మార్చి28 స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రాకు శుక్రవారం మద్రాస్ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అంతర్‌రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతూ కమ్రా మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ సుందర్ మోహన్ ధర్మాసనం ఎదుట అత్యవసర విచారణ కోరుతూ కమ్రా తరపున న్యాయవాది వి. సురేష్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం రాత్రి ఈ–ఫైలింగ్ ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేయబడింది. నేడు విచారణ చేపట్టిన కోర్టు ఏప్రిల్ 7 వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేసిందిఅంధేరీ తూర్పు ఎమ్మెల్యే ముర్జీ కాజీ పటేల్ దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు ముంబయిలోని ఖార్ పోలీస్ స్టేషన్‌లో తనపై కేసు నమోదైందని పేర్కొన్నారు. ఈ కేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందే వరకు తనకు అంతర్ రాష్ట్ర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
శనివారం 29 మార్చి 2025

# మతిస్థిమితం లేక మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 28మతిస్థిమితం కోల్పోయి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండలం కురుమేడు గ్రామానికి చెందిన అనంతుల వెంకటయ్య తండ్రి నారయ్య 55 గత 30 సంవత్సరాల క్రితం కుర్మేడు గ్రామానికి చెందిన అనుమంతుల వెంకటమ్మ 50 తో వివాహం కాగా వారికి ఇద్దరు మగ పిల్లలు. అప్పటి నుండే అతని భార్య అతని గ్రామస్తులను తిట్టుకుంటూ పిచ్చిదాని వలె తిరుగుతూ, అప్పుడప్పుడు ఇల్లు వదిలేసి, చెరువుగట్టుఇతర దేవాలయాల వద్దకు వెళుతూ తిరిగి ఇంటికి వచ్చేది. అతను వెళ్లి ఆమెను తిరిగి ఇంటికి తీసుకొచ్చేవారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆమెతో వేగలేక గత 23 సంవత్సరాల క్రితం అతను, అనుమంతుల పార్వతమ్మను రెండో వివాహం చేసుకున్నాడు. అతని మొదటి భార్య అయిన అనుమంతుల వెంకటమ్మ కుర్మేడు గ్రామంలో పాత ఇంటి వద్ద ఉంటుండగా, అతను కుర్మేడు గేటు పైన కొత్త ఇంట్లో ఉంటున్నాడు. అయితే అతను నెలరోజుల నుండి ఉదయం, సాయంత్రం అతని భార్య అయిన అనుమంతుల వెంకటమ్మ ఇంటి వద్ద ఉన్నదా లేదా అని ఒక కంట కనిపెడుతూ ఉండేవాడు. గురువారం రాత్రి 11 గంటల వరకు అతని భార్య అయిన అనుమంతుల వెంకటమ్మ పడుకునే అంతవరకు అతనితోపాటు అతని భార్య, వదిన గౌని లింగమ్మ, ఆమె ఇద్దరు కొడుకులు అయినా గౌని శ్రీను, గౌని శ్రీశైలం అక్కడే ఉండి, తిరిగి ఉదయం 9 గంటల ప్రాంతంలో వచ్చి చూడగా, అతని భార్య అయిన అనుమంతుల వెంకటమ్మ చీరతోఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయి ఉన్నది. అతని భార్య మరణం పట్ల ఎలాంటి అనుమానం లేదు, నా భార్య అనుమంతుల వెంకటమ్మ మతిస్థిమితం సరిగ్గా లేకపోవడం వలన పిచ్చితనంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత



జహీరాబాద్, సూర్య టుడే న్యూస్ మార్చి 28
ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డ,సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు.28 వ తేదీనజహీరాబాద్ మండలం వివిధ గ్రామాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గిరిధర్ రెడ్డి గెస్ట్ హౌస్ లో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,లబ్దిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రారంభోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



చింతపల్లి, సూర్య టు డేస్ ప్రతినిధి మార్చి 28
చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన వనం మైసమ్మ అమ్మవారి గుడిలో ధ్వజ స్థంభం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేను బాలు నాయక్ ను ఆహ్వానించగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ దొంతం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, గుండ్లపల్లి నరసింహ్మరెడ్డి, పోలేపల్లి రాంనగర్ మాజీ ఎంపిటిసి మునుకుంట్ల శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొప్పుల జంగయ్య గౌడ్, మాజీ డైరెక్టర్ దుబ్బాకల మదార్ గౌడ్, గుడి చైర్మన్ సిద్ధగోని కృష్ణ గౌడ్, కొప్పుల యాదయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మునుకుంట్ల శేఖర్ గౌడ్, జంగిటి శీను, ఊకోండి యాదగిరి గౌడ్, ముద్ద మల్లేష్ గౌడ్, దొంతగోని

# రైతు సేవా సహకార సంఘం 52వ సర్వసభ్య సమావేశం





తుర్కయంజాల్,సూర్య టుడే:రాష్ట్రంలో రైతు ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అనేక చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.తుర్కయంజాల్‌లోని రైతు సేవా సహకార సంఘం కేంద్ర కార్యాలయంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన 52వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ కోహెడలో త్వరలోనే ప్రపంచ స్థాయి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ రాబోతోందని అన్నారు. సుమారు రూ.4వేల కోట్లతో మార్కెట్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు .మాసాబ్‌చెరువు వ్యవహారంపై అసెంబ్లీలో లేవనెత్తగానే హైడ్రా అధికారులు హుటాహుటిన చెరువులో వేసిన రోడ్డును తొలగిస్తున్నారని అన్నారు.కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై పవర్‌వీడర్లు మినీ ట్రాక్టర్లు, టార్పాలిన్లు, నూర్పిడి యంత్రాలను ఇచ్చేందుకు డీసీసీబీలో చర్చిస్తామని తెలిపారు. ధాన్యం ఆరబోసుకునేందుకు కల్లాలు ఏర్పాటు చేసుకునే రైతులకు సహాయం అందిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, శీలం లక్ష్మమ్మ, చెక్క లక్ష్మమ్మ, చాపల యాదగిరి, సామ సంజీవరెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, కుతాడి నర్సింగరావు, కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, బీజేపీ నాయకులు కందాడ బలదేవరెడ్డి, ఎలిమినేటి నర్సింహారెడ్డి, బ్యాంకు సీఈవో వై.రాందాస్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీలలో నాంపల్లి గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

- తైక్వాండో విజేతలను అభినందించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు
- ఆత్మరక్షణకు తైక్వాండో దోహదపడుతుంది
- తైక్వాండో విజేతలను అభినందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు



నాంపల్లి మార్చి 28 (సూర్య టుడే):ఆత్మ రక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 23వ తేదీ ఆదివారం నాడు చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన యునైటెడ్ నలగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ -2025 పోటీల్లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యా సంస్థలలోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో సాత్విక, అకిరా నందన్, విగ్నేష్, శ్రీమాన్, అభిలాష్, దేవ వర్షిని, సాయితేజ, చంద్ర దీపక్ స్వర్ణ పతకాలు, అక్షర, ఓలివ్ శ్రేష్ట, రుషిక, మనోజ్, శివప్రసాద్, లిత్విక్, మోహన్ లు రజత పతకములు, సంతోష్, సాత్విక్, ఆంజనేయులు, రాజు, యాదగిరి, చంద్రేశ్వర్, ఆదిత్య, ప్రణవ్, గణేష్ రిత్విక్ రెడ్డి, వినయ్ తేజ, వరుణ్ తేజ్, మన్విత కాంస్య పతకాలను సాధించారు. వీరిని శుక్రవారం నాడు గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించి పుట్టిన ఊరుకు , చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, తైక్వాండో ట్రైనర్ నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తక్షణమే పరిష్కరించాలి

## బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్

## ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత



యాచారం సూర్య న్యూస్ (మార్చి 28):. యాచారం మండలంలో 24 గ్రామపంచాయతీలలో నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ముందు బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవికాలం లో తీవ్రమైన ఎండలు పండిపోతున్నాయి. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో బోరు బావులు బాగు చేయించి నీటి సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని అన్నారు. మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం అంతరాయం లేకుండా సరఫరా చేయాలని ఎంపీడీవో ను కోరారు.ఎంపీటీవో మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకునేందుకు గ్రామ సెక్రెటరీలకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. ప్రజా సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోగికార్ రమేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ పల్లపు నరేష్, గురిగే బీరప్ప, నారీమల్ల రమేష్, పత్తి కృష్ణ, పెద్దులు, కొండపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానం



చండూరు మార్చి 28 (సూర్య టుడే):
శుక్రవారం రోజు నల్లగొండలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు ఎడ్ల బిక్షం, ప్రధాన కార్యదర్శి మాదగోని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# టియుడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు రాపోలు ప్రభాకర్ కు ఘన సన్మానం



చండూరు మార్చి 28 (సూర్య టుడే):
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే-ఐజెయు) నియోజకవర్గ అధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్ నియామకమైన సందర్భంగా చండూరు మార్కండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు గంజి గంగాధర్, గౌరవ సలహాదారులు గంజి బిక్షం, గంజి అశోక్ కుమార్, చిలుకూరి మణికుమార్, కిరణ్ కుమార్, చిరంజీవి, సూరపల్లి రాఘవేంద్ర, రవి, భాస్కర్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# కుర్మ సామాజిక వర్గానికి మంత్రి మండలిలో అవకాశం కల్పించాలి

## - అందిర్యా రాజశేఖర్



చండూరు మార్చి 28 (సూర్య టుడే): తెలంగాణ మంత్రివ ర్గంలో కురుమలకు అవకాశం కల్పించాలని కురుమ సంఘం అంగడిపేట అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందిర్యా రాజశేఖర్ కురుమ శుక్రవారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తెలంగాణలో 48 లక్షల మంది కురుమలు ఉన్నారని అలాంటి వారిని చిన్నచూపు చూడొద్దని ఆయన అన్నారు. మంత్రివర్గ విస్తరణలో కురుమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ శాతం అవకాశం కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఉద్దేశపూర్వకంగా చేయకండి

## 20 మందికి పని కల్పించినాను- హెూటల్ నిర్వాహకుడు ఇఫ్రాన్ ఆవేదన



కొత్తూరు, సూర్య టుడే (మార్చి 28) ఉద్దేశపూర్వకంగా తనిఖీలు చేయకండి. హెూటల్ నిర్వాహకుడు ఇఫ్రాన్ ఆరోపించారు. తనిఖీల పేరుతో తన హెూటలను బదునం చేస్తున్నారని స్టార్ బావార్చి హెూటల్ నిర్వాహకుడు ఇఫ్రాన్ శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వాపోయారు. తన హెూటల్ పక్కన చాలా హెూటల్స్ ఉన్నాయని కేవలం దురుద్దేశంతో మున్సిపల్ సిబ్బంది ఒక హెూటల్లోనే తనిఖీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. సిబ్బంది సరాసరి తన హెూటల్కు వచ్చి తనిఖీలు చేస్తే మిగతా హెూటల్ సిబ్బంది జాగ్రత్త పడుతున్నారని చెప్పారు. ఇంతకుముందు ఒకసారి తనిఖీలు చేసి తన హెూటల్ పేరును చెడగొట్టే ప్రయత్నం చేశారని అన్నారు. అపరిశుభ్రంగా ఉందని ఫైన్ లు రాస్తున్నారని చెప్పారు. కుళ్ళిపోయిన పదార్థాలు ఉన్నాయని ఎలా నిర్ధారించారని ప్రశ్నించారు. ఏమైనా వాసన వచ్చిందా లేక ల్యాప్ కు పంపించి పరీక్షలు చేశారని అన్నారు. పెద్ద హెూటల్ లో 10 కిలోల మాంసం కూడా తెచ్చి నిల్వ చేయకూడదా? అని ప్రశ్నించారు. తన హెూటల్ ను నమ్ముకొని 20 మంది బతుకుతున్నారని అన్నారు. పదే పదే తనిఖీలు వల్ల గిరాకీ దెబ్బతింటుందని వాపోయారు. హెూటళ్లపై చాలా పెట్టుబడి పెట్టామని బదనాం చేస్తేూ కస్టమర్లు ఎలా వస్తారని అన్నారు. మున్సిపల్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించి వస్తువులను చిందర వందరగా పడి వేశారని వాపోయారు. మున్సిపల్ సిబ్బంది ఇచ్చే సూచనలు పాటించేందుకు తన సిద్ధంగా ఉన్నానని చెప్పారు.

# కులమతాలకు అతీతంగా ఇఫ్తారు విందు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు - మాధగోని జంగయ్య గౌడ్.



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 2
మంచాల మండలం రంజాన్ మాసం సందర్భంగా భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలోని మర్రి గూడ మండలం.ఖుదా బక్ష్ పల్లి గ్రామంలోని స్థానిక మాజిద్ పాత్రికేయుడు మహమ్మద్ వహీద్ ఏర్పాటు చేసిన రంజాన్ మాసం ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోనిజంగయ్యగౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఒక నెల రోజులు పవిత్రమైన మనస్సుతో రంజాన్ మాసంలోఉప వాసంఉంటూ కులమతా లకు అతీతంగా హిందూ ముస్లిం బాయి బాయి అంటూ అందరి తో కలసి మెలసి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకునే గొప్ప పండుగ రంజాన్ అన్నారు. అనంతరం ముస్లిం పెద్దలు మాధగోని జంగయ్య గౌడ్ ను రిపోర్టర్ మహమ్మద్ వహీద్ ను శాలు వాతో ఘనంగా సన్మానించారు. వెంటనే మహమ్మద్ వహీద్ ముస్లిం కులపెద్దలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం వైయస్ అర్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి ముస్లిం సోదరుల కరీంబషారత్,మహమ్మద్ జిలాని,జాపర్,జావిద్,యూ సుఫ్,నిరంజన్,మాజిద్, సాజిద్,మిద్దె లింగం,మైలారపు గిరి తదితరులు పాల్గొన్నారు.


# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



చండూరు మార్చి 28 (సూర్య టుడే):
గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ జంగమ్మ వెంకయ్య కుమారుడు భీమనపల్లి సైదులు వయసు 48 సంవత్సరాలు సాయంత్రం 6 గంటల సమయంలో తన రెండు ఎకరాల పొలం కు మోటరు ఆన్ చేస్తుండగా షార్ట్ సర్క్యూట్ జరిగి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. అతని భార్య పేరు అనురాధ ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు. కొడుకు లోకేష్ బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. పెద్ద కుమార్తె శ్వేత నర్సింగ్ చదువుతున్నది. రెండో కుమార్తె నందిని ఇంటర్మీడియట్ పూర్తి చేసింది.

# సర్పంచుల పోస్టు కార్డు ఉద్యమం

- పెండిగు బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రికి మాజీ సర్పంచ్ పోస్టు కార్డు ద్వారా వినతి.
- రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి





ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 28తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దితే ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపోల్ మాజీ సర్పంచులు సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాష్ట్ర స్థాయి పోస్టు కార్డు ఉద్యమాన్ని రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో పోస్టాఫీసు దగ్గర ముఖ్యమంత్రికి పెండిగు బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డు పంపారు.అనేక నిరసనలు,ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, సర్పంచులను పట్టించుకోక ఆర్థికంగా కుదేలు చేసిందని ధ్వజమెత్తారు ..ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని సర్పంచుల పోస్టుకార్డు ఉద్యమానికి రాష్ట్ర కార్యవర్గం శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను పోలీసు వారిచే అణిచివేయడం తగదని అన్నారు.అక్రమ అరెస్టులకు నిరసనగా పోస్టు కార్డు ద్వారా సర్పంచుల యొక్క గోస ముఖ్యమంత్రి గారికి తెలియజేయడమే లక్ష్యంగా సర్పంచులందరూ పాల్గొన్నట్లు తెలిపారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదు అనిఅడిగారు. హంగులు, ఆర్భాటాలకు, ప్రకటనల ద్వారా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని,ఆదర్శవంతంగా గ్రామాలను తీర్చిదిద్దిన సర్పంచులను అరెస్టు చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తెలంగాణ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## ఖురాన్ కంఠస్థం చేసి తరావిహ్ నమాజ్ లో చదివి వినిపించిన మజీద్ ఇమామ్ సాహబ్ నీ ఘనంగా సన్మానించిన మజీద్ కమిటీ సభ్యులు



చండూరు మార్చి 28 (సూర్య టుడే):
సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పురస్కరించుకొని స్థానిక ముస్లీం సోదరులు మజీద్ ఏ మహ్మద్ ఖాసీం మజీద్ లో రంజాన్ నెల ప్రారంభమైన ప్రతి రోజు నుండి లైలతుల్ ఖద్ర్ రాత్రి వరకు ఇషా నమాజు అనంతరం తరావిహ్ నమాజు లో మజీద్ ఇమామ్ సాహబ్ షంషధ్ ఖురాన్ నీ కంఠస్థం చేసి స్థానిక ముస్లీం సోదరులకు తరావిహ్ నమాజు చదివించడం జరిగింది. వారికి భువనగిరి ఫేరోజ్ భాయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మత పెద్ద మహ్మద్ ఉస్మాన్ సాహబ్ మజీద్ ఇమామ్ సాహబ్ షంషద్ కి పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, మజీద్ కమిటీ సధర్ సాహబ్ మహ్మద్ మునీర్, నాయబ్ సదర్ మహ్మద్ ఏజాస్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్, కమిటీ సభ్యులు మహ్మద్ అజీమ్, మహమ్మద్ సలీం, మహ్మద్ అఖిల్, మహ్మద్ ఆధిల్, అర్బాస్, అస్లామ్, తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి మైనారిటీ కమ్యూనిటీ హాల్లో ఇఫ్తార్ విందు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి 28పవిత్ర రంజాన్ మాసము సందర్భంగా ప్రభుత్వము తరపున శుక్రవారం ముస్లిం మైనారిటీ చింతపల్లి సోదరులకు దావత్ ఏ ఇఫ్తార్ విందును ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ చింతపల్లిలో నిర్వహించారు. ఇఫ్తార్ విందు కార్యక్రమానికి గ్రామంలోని ముస్లిం మత పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేశారు.

# భావస్వేచ్ఛను గౌరవించాలి

- అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది
-సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి28: కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది.ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాధ్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ- వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయ లేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 29 మార్చి 2025

# మళ్లీ పెరగనున్న మెట్రో చార్జీలు

**కేంద్రం అనుమతి కోరేందుకు ప్రయత్నాలు**



హైదరాబాద్, మార్చి28 మెట్రోకు ఈ మధ్యకాలంలో నష్టాలు వస్తుండటంతో హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ రేట్లు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు ఎల్అండ్టీ, హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) సంస్థ అధికారులు ప్రయత్ని స్తున్నారు రోజుకు కోటిన్నర రూపాయల నష్టం వస్తోందని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు ఇప్పటికీ వడ్డీలు చెల్లించలేకపో తున్నామని ఎల్అండ్టీ సంస్థ చెబుతోంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం వేయొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సుముఖంగా లేదని తెలుస్తోంది. నగరంలో మొదటిదశ ప్రాజెక్టును ఎల్అండ్టీ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీపీపీ)లో 2012లో రూ.14,132 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి 2017 నవంబరులో పూర్తిచేశారు. మూడు కారిడార్ల పరిధిలో ప్రయాణించే వారి సంఖ్య రోజూ 5.10 లక్షలకు చేరింది. కరోనాకు ముందు రోజుకు రూ.80 లక్షలకు పైగా ఎల్ అండ్ టీ ఆదాయం సమకూర్చుకుంది. అయితే, 2020లో కరోనా లాక్డౌన్తో మెట్రో కుదేలైంది. 2022 నుంచి క్రమంగా కోలుకున్నా నష్టాల ఊబి నుంచి బయటపడలేదని చెబుతోంది. మెట్రో నిర్వహణలో రోజుకు సుమారు రూ.కోటిన్నర వరకు నష్టం వస్తున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు తరచూ చెబుతున్నారు. ఆశించినవిధంగా ప్రయాణి కుల సంఖ్య రోజుకు 6 లక్షలకు పెరగక పోవడం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో నష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. టికెట్ రేట్ల సవరణ విషయంపై హెచ్ఎంఆర్ సంస్థ, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబరులో కమిటీని నియమించింది. ఆ కమిటీ ప్రజాభిప్రా యాన్ని సేకరించి నివేదిక సమర్పిం చింది. అదే సమయంలో 2023 జనవరి నుంచి రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం రావడంతో టికెట్ చార్జీల విషయం మరుగునపడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు హెచ్ఎంఆర్, ఎల్అండ్టీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మెట్రోకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా తగ్గిందని, కనీసం టికెట్ చార్జీలు పెంచుకునే అవకాశం కల్పిస్తే కొంతైనా నష్టాలను పూడ్చుకుంటామని ఎల్అండ్టీ కోరుతోంది. అయితే మెట్రో రెండో దశ నిర్మాణంపై దృష్టి సారించిన సర్కారు ఇప్పుడు కేంద్రానికి ఈ విషయం తెలియజేస్తే... అసలు లక్ష్యం దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాకుండా కాలుష్యరహితంగా నడిచే మెట్రో రైళ్లలో టికెట్ ధరలు అందుబాటులో ఉండాలని, పెంచితే ప్రయాణికుల సంఖ్య పడిపోతుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది.

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

**వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్**



ఢిల్లీ,మార్చి28: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లను న్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లను న్నారు. ఏప్రిల్ 3-4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్లో పర్యటించనున్నట్లు- భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4-6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు- భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 - 4 తేదీల్లో ప్రధాని థాయ్లాండ్లో పర్యటించనున్నారు. థాయ్లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు-బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

## కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

- అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్
- పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, మార్చి28 కాంగ్రెస్ పాలనలో ప్రజలు అశాంతిగా ఉన్నారని, ఈ పాలన ఎప్పుడు ఆగిపోతుందోనని ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు. రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని

## భద్రాచలం ప్రభుత్వా దవాఖాన వద్ద ఉద్రిక్తత

**భవనం కూలిన ఘటనలో న్యాయం చేయాలని ఆందోళన**

భద్రాచలం, మార్చి28 :భవనం కుప్పకూలిన ఘటనలో శిథిలాల కిందపడి చనిపోయిన మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కుల సంఘాలు, వామపక్ష, కుల సంఘా నాయకులు, తాపీమేస్త్రి ఉపేందర్ బంధువులు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబాలకు రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే మృతదేహాలకు పోస్టుమార్టం చేయాలని ప్రభుత్వ దవాఖాన మార్చురీ ఎదుట ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు హాస్పిటల్కు చేరుకున్నారు. వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. శ్రీపతి సేవా ట్రస్టు పేరిట భద్రాచలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఆరు అంతస్థుల భవనం బుధవారం కూలిన ఘటన విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. శిథిలాల కింద చిక్కుకుని తాపీమేస్త్రి ఉపేందర్, కార్మికుడు కామేశ్వర్రావు మృతిచెందారు. గురువారం శిథిలాల్లో చిక్కుకుపోయిన తాపీమేస్త్రి కామేశ్వర్రావును అధికారులు ప్రాణాలతో బయటకుతీశారు. కానీ అప్పటికే కాలు, చెయ్యి నుజ్జునుజ్జయి, తీవ్ర రక్తస్రావం జరిగిన కామేశ్వర్రావు దవాఖానకు తరలించిన వెంటనే ప్రాణాలు వదిలాడు. శుక్రవారం ఉదయం ఉపేందర్ మృతదేహాన్ని శిథిలాల కిందినుంచి రెస్క్యూ సిబ్బంది వెలికి తీసింది. పోస్టుమార్టం అనంతరం ఉపేందర్ డెడ్బాడీని ఆయన కుటుంబ సభ్యులకు అందజేయనున్నారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్లో మరో మృతదేహం గుర్తింపు




నాగర్ కర్నూల్,మార్చి28ఎస్ఎల్బీసీ టన్నెల్లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు 600 మంది.. మూడు స్విఫ్ట్లల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురదమయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. కార్మికుల మృతదేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకుపోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కేడవార్ డాగ్స్ను తెప్పించి మరోసారి సొరంగంలో పరిశీలించినా దుర్వాసన వల్ల మృతదేహాలను గుర్తించకపోయినట్టు తెలుస్తుంది. శుక్రవారం ఏడున్నర గంటల ప్రాంతంలో రెస్క్యూ బృందాలు మరోమారు టన్నెల్లోకి సహాయక చర్యలు చేపట్టేందుకు బయలుదేరాయి. రెస్క్యూ బృందాలు మధ్యాహ్నం తర్వాత బయటకు వచ్చే అవకాశం ఉండడంతో మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో ఉన్న మరో వ్యక్తి డెడ్ బాడీ వివరాలు తెలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం శివశంకర్ అనే ఓ ప్రత్యేక అధికారిని నియమించింది.

## రైతులపై దమనకాండ దారుణం

**ఆందోళనలో నష్పోయిన రైతులను ఆదుకోవాలి**

**కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేత సర్వన్ సింగ్ పాంధర్**

పటియాలా,మార్చి28 రైతుల నిరసనల్లో జరిగిన నష్టానికి రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీకి చెందిన రైతు నేత సర్వన్ సింగ్ పాంధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులపట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నదని పంజాబ్లోని ఆప్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతుల డిమాండ్లను పరిష్కరించకపోగా.. నిరసనలు చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న సిఎం భగవంత్మాన్, ఆప్ ప్రభుత్వంపైనా ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేడు ఆయన ముక్తసర్ సాహిబ్ జైలు నుండి విడుదలయ్యాడు. రైతుల ఉద్యమాన్ని అణిచివేస్తున్న ఆప్ ప్రభుత్వ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన జైలు నుంచి విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళలను అణచివేస్తోంది. దీనికి వ్యతిరేకమని రైతుల నిరసనలకు మద్దతిస్తామని ఆప్, సిఎం భగవంత్ మాన్ చెబుతున్నారు. కానీ పంజాబ్లో వాస్తవానికి జరుగుతున్నదేంటి? ఆప్ ప్రభుత్వం కూడా రైతు ఉద్యమాన్ని అణచివేస్తోంది. వారి న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనలు చేస్తున్న రైతులపై పంజాబ్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుంటు-ంది? ప్రభుత్వ చర్యల వల్ల మా -టె-ంట్లు-, ట్రాక్టర్లు మొదలైన వాటికి నష్టం వాటిల్లింది. వీటికి నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. మా డిమాండ్లు నెరవేరే వరకు మా ఉద్యయమం కొనసాగుతుంది' అని ఆయన అన్నారు

## యువకుడిని నరకిచంపిన యువతి తండ్రి

**ప్రేమ వ్యవహారంతోనే ఘటన**

పెద్దపల్లి, మార్చి28 : పుట్టిన రోజే ఓ యువకుడిని యువతి తండ్రి గొడ్డలిలో అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన పూరేళ్ల సాయికుమార్ గౌడ్ (17) వేరే సామాజిక వర్గానికి చెందిన యువతి ప్రేమిస్తున్నాడు. ఈ క్రమంలో సాయి తన పుట్టినరోజు వేడుకలు చేసుకుంటుండగా అక్కడకు వచ్చిన యువతి తండ్రి సాయిపై గొడ్డలితో వేటు వేశాడు. మొదట సాయి మెడపై అమ్మాయి తండ్రి వేటు వేయగా.. తీవ్రంగా గాయపడిన యువకుడు అక్కడిని నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయినప్పటికీ అతడిని వదలలేదు. సాయి కుమార్ను కాపాడటానికి స్నేహితులు కూడా వెనకే పరిగెత్తారు. కానీ బొడ్రాయి దగ్గర మళ్లీ వరుసగా సాయిపై గొడ్డలి పోట్లు పడ్డాయి. దీంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. సాయిని నరికిన వెంటనే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## అభివృద్ధి తెలంగాణ కాస్త.. ఆత్మహత్యల తెలంగాణగా మారింది

**15 నెలల్లోనే రాష్ట్రం దివాలా : కేటీఆర్**



వరంగల్, మార్చి28 నాటి బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితే... 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసిందని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమాధి, మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలన్నారు. హైదరాబాద్లో గత త్రైమాసికంలో 49 శాతం విక్రయాలు తగ్గాయని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ పాలనలో ఎన్ని దారుణాలు చూడాలోనని ఆందోళన వ్యక్తంచేశారు.

## సమస్యలకు చావే పరిష్కారం కాదు

- కుటుంబ పెద్దలు ఆత్మహత్యలతో కుటుంబాలు చిన్నాభిన్నం
- మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్



హైదరాబాద్,మార్చి28: చిన్నచిన్న విషయాలకు ఆవేశంతో ఆత్మహ త్యలకు పాల్పడవద్దని, దానివల్ల వారి కుటుంబాలు అనాథాలుగా మిగు లుతున్నారని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాదుల్లా అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న పారుఖ్ హుస్సేన్ బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఉదయం పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. చిన్న వయసులోనే షాదుల్లా మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉండి వారి పిల్లలను మైనార్టీ హాస్టల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తామని పేర్కొన్నారు.

ఆవేశంతో యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని. వారు ఆత్మహత్యలు చేసుకుంటే కుటుంబాలు అనాథలుగా మిగులుతాయని విచారం వ్యక్తం చేశారు. షాదుల్లా వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ వ్యాపారంలో నష్టం రావడం, అప్పులు బాధతో ఆత్మహత్య పరిష్కారంకాదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆపద ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉంటానన్నారు.

సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 29 మార్చి 2025

## సంపాదకీయం

# నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు !

ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్దం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావులేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్‌ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్‌ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేంవత్ రెడ్డి పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికారపక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండడంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్శణ ఎక్కువ. సిద్ధాంత నిబద్ధతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్ధాంతం ఇది. ఈ సిద్ధాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్‌ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్‌ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్దిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్విని యోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్‌ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్‌ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరి÷–ణించుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రద్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్ఛీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్దాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం, తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంటనడుస్తారు.

శుక్రవారం 28-3-2025 ఎడిటర్

# ఐఐటిల స్థాపన గొప్ప ముందడుగు

- ఆర్థిక సంస్కరణలు భారత్‌ను నిలబెట్టాయి
- మరో 40 ఏళ్ల వరకు మనకు జనాభా సమస్య లేదు
- మద్రాస్ ఐఐటి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



చెన్నై,మార్చి28 ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని చంద్రబాబు తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందని అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని,ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగింది అని చెప్పారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందన్నారు. అందుకే దేశానికి మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదు అని సిఎం చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెన్నైలో పర్యటిస్తున్నారు. శుక్రవారం మద్రాసు ఐఐటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్–2025'లో పాల్గన్న ముఖ్యమంత్రి ... ఐఐటీ విద్యార్థులతో మాట్లాడారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో మనది పదో ఆర్థిక వ్యవస్థ అని, ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందని చెప్పారు. భారత్‌కు ఉన్న గొప్పవరం జనాభా అని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. మనమంతా కఅషి చేస్తే త్వరలోనే ప్రపంచంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని, మన దేశానికి మరో 40 ఏళ్ల వరకూ ఆ సమస్య లేదు అని చంద్రబాబు ప్రసంగించారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని ప్రశంసించారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతున్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 35–40 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారనీ, ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారని విమర్శించారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్‌ఎన్‌ఎల్, వీఎస్‌ఎన్‌ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌ను మొదట కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సంబంధం లేదని చెప్పారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానన్నారు. 45 నిమిషాలు తనతో మాట్లాడారని తెలిపారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ నెలకొల్పాలని కోరానన్నారు. ఇప్పుడు అదే సంస్థకు సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని సిఎం తెలిపారు. ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అంతా భారతీయులదేనని చెప్పారు. మరోవైపు సీఎం చంద్రబాబుకు మద్రాస్ ఐఐటీ– విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఆయన ప్రస్తావన వచ్చినప్పుడల్లా కేరింతలు, చప్పట్లతో ప్రాంగణం మార్మోగింది.

# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

## వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు



న్యూఢిల్లీ,మార్చి28): కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు– ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19 నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్శిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు

. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.

# హన్మకొండలో టాటూగ్యాంగ్ హల్‌చల్

- భారీ దోపిడీకి పక్కా స్కెచ్.. ఓ ఇంట్లో భారీ దోపిడీ
- సీసీ కెమెరాల ఆధారంగా పోలీసుల దర్యాప్తు
- అంతర్రాష్ట్ర ముఠా పనేనని అనుమానాలు



వరంగల్, మార్చి28 వరంగల్‌లో “టాటూ గ్యాంగ్”.. భారీ దోపిడీలకు పక్కా ప్లాన్‌తో రంగంలోకి దిగిన ఈ ముఠా టార్గెట్ చేసింది.. విశాలంగా ఉంటే ధనవంతుల ఇళ్లను టార్గెట్ చేసి లూటీలకు బరితెగిస్తోంది.. తాజాగా హనుమకొండ పరిధిలోని ఓ ఇంట్లో భారీదోపిడీకి ప్రయత్నం చేశారు.. అదృష్టవశాత్తు ఆ ఇంట్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.. సీసీ కెమెరా ఫుటేజ్ చూసి షేక్ అయిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యారణ్యపురిలో జరిగిన రాబరీ నగరమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది..సీసీ కెమెరా ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు ఒక్కసారిగా షాక్ అయ్యారు.. ఈ దోపిడికి పాల్పడిన ముఠా మామూలు దొంగలు కాదని కరడుగట్టిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా అని గుర్తించారు.. మొత్తం ఆరుగురు వ్యక్తులు ముసుగులు ధరించి దోపిడీలకు పాల్పడ్డారు.. వాళ్ళ ఒంటిపై ప్రతి ఒక్కరి ఎడమ చేతిపై పచ్చబొట్టు, చేతిలో మారణాయుధాలు కలిగి ఉండడం చూసి ఇదేదో డిఫరెంట్ డేంజర్ గ్యాంగ్‌గా భావిస్తున్నారు. విద్యారణ్యపురిలో దోపిడీకి పాల్పడిన ఈ ముఠా ఆ ఇంటి కిటికీ గ్రిల్స్ ధ్వంసంచేసి ఇంట్లోకి ప్రవేశించారు.. విలువైన వస్తువులు దొంగిలించారు.. సీసీ కెమెరాల్లో వాళ్ల దోపిడి దృశ్యాలు అంతా రికార్డయ్యాయి.

అర్ధరాత్రి దోపిడికి పాల్పడిన ముఠా రెండున్నర గంటలపాటు ఆ ఇంట్లోనే గడిపినట్టుగా సీసీ కెమెరా ఫుటేజ్‌లో లభ్యమైన ఆధారాలను బట్టి పోలీసులు గుర్తించారు.. ఈ ముఠా ఇంట్లోకి ప్రవేశించిన సమయంలో ఆ ఇంట్లోని వారు గాఢ నిద్రలో ఉన్నారు. ఎవరు నిద్రలేచి ప్రతిఘటిం చకపోవడంతో అంతా ప్రాణాలతో బయటపడ్డారు.. లేకపోతే ఊహించిన విధంగా ప్రాణనష్టం జరిగి ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ దోపిడీ ఘటన జరిగి 24 గంటల వ్యవధిలో వాళ్ళు ఇంకా సిటీ దాటి వెళ్ళలేదని పోలీసు నిఘా వర్గాలు, టీమ్స్ గుర్తించాయి.. ఆరు ప్రత్యేక బృందాలతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. ఈ ముఠా వరంగల్ సిటీ పరిసర ప్రాంతాల్లోనే ఎక్కడో తలదాచుకున్నారని.. కచ్చితంగా ఏదో ఒక దారుణానికి పాల్పడతారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎలాంటి ఘటనలు జరగకుండా ముందుగా అప్రమత్తమైన పోలీసులు.. నగర పరిసరాలన్నీ జల్లెడ పడుతున్నారు.. టాటూ దొంగల గురించి ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు.. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.. ఈ దొంగల గురించి ఏమైనా సమాచారం ఉంటే.. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు.




## తీవ్ర ఒడిదుడుకుల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు

ట్రంప్ టారిఫ్ భయాల నేపథ్యంలో ఈ ఏడాది చివరి మార్కెట్ సెషన్‌లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు తీవ్ర ఒడిదుడుకుల మధ్య కొనసాగి, చివరికి నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా అన్ని మార్కెట్లు కూడా ఇవాళ నష్టాల్లో ఉండటం విశేషం.భారత స్టాక్ మార్కెట్ సూచీలు ఈ ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ సెషన్ అయిన ఇవాళ(శుక్రవారం) నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా అన్ని మార్కెట్లు నేడు నష్టాల్లో ఉండటం విశేషం. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పుడు ఫ్లాట్‌గా మొదలైనప్పటికీ కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఆ తర్వాత ఒక్కసారిగా లేవడం, తర్వాత భారీగా పడిపోవడం, మళ్లీ కాస్త రికవరీ అవడం ఇదీ.. ఇవాల్టి మార్కెట్లో కనిపించిన దృశ్యం. మార్కెట్ ఇవాళ అధిక ఓలటాలిటీని చూపించింది. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 191.51 పాయింట్లు



నష్టంతో 77,414.92 వద్ద ముగియగా.. నిఫ్టీ 72.60 పాయింట్ల నష్టంతో 23,519.35 దగ్గర ముగిసింది.

# ఏప్రిల్ 1 నుంచి మారనున్న రూల్స్ ఇవే..




ఏప్రిల్ 1, 2025 నుంచి ఇండియాలో కొత్త ఆర్థిక సంవత్సరం (2025-26) మొదలు కానుంది. ఈ నేపథ్యంలో పలు కీలక ఆర్థిక నియమాల్లో మార్పులు జరగనున్నాయి. ఈ వివరాలు తెలుసుకోవడం ద్వారా మీరు ఆర్థికంగా నష్టపోకుండా ఉండవచ్చు. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.భారతదేశంలో ఏప్రిల్ 1, 2025 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం (2025-26) మొదలవుతుంది. ఇదే సమయంలో మార్చిలో ఉగాది పండుగ తర్వాత కొత్త సంవత్సరం కూడా మొదలు కానుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1 నుంచి పలు కీలక ఆర్థిక నియమాల్లో మార్పులు అమలులోకి రానున్నాయి. ఈ మార్పులు సామాన్య ప్రజల ఆర్థిక జీవితంలో పన్ను చెల్లింపులు, బ్యాంకింగ్, మ్యూచువల్ ఫండ్స్, గ్యాస్ సిలిండర్ ధరలు, క్రెడిట్ కార్డ్ పాయింట్ల సహా తదితర అంశాలపై ప్రభావం చూపిస్తాయి. ఈ మార్పుల గురించి మీరు ముందే తెలుసుకుంటే, మీ ఆర్థిక ప్రణాళికను ఇబ్బంది లేకుండా సిద్ధం చేసుకోవచ్చు. అయితే మారనున్న అంశాలేంటనేది ఇక్కడ చూద్దాం.

**1. ఆదాయపు పన్ను మినహాయింపు పెంపు**

ఆదాయపు పన్ను విధానంలో కొన్ని కీలక మార్పులు 2025-26 ఆర్థిక సంవత్సరంలో అమలు కానున్నాయి. ప్రస్తుత పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఇందులో, వేతన జీవులకు స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000 కలుపుకొని, మొత్తం రూ. 12.75 లక్షల వరకు ఆదాయం పన్ను రహితంగా ఉంటుంది. ఇది మధ్యతరగతి వర్గానికి ఒక మంచి ఊరటనిస్తుంది.

**2. టీడీఎస్ టీసీఎస్‌నియమాల్లో మార్పులు**

భారతదేశంలో డివిడెండ్ ఆదాయంపై టీడీఎస్ పరిమితి రూ. 5,000 నుంచి రూ. 10,000కి పెరుగుతుంది. ఇదే విధంగా, మ్యూచువల్ ఫండ్ యూనిట్లపై వచ్చే ఆదాయంపై కూడా టీడీఎస్ పరిమితి రూ. 5,000 నుంచి రూ. 10,000కి చేరుతుంది.

అలాగే, విద్యా రుణాలపై టీసీఎస్ మినహాయింపు తొలగించబడింది. ఈ మార్పుల ప్రకారం, రూ. 7 లక్షలకు మించిన విద్యా లావాదేవీలపై 5% టీసీఎస్ విధించబడుతుంది. విదేశీ చెల్లింపుల పరిమితి కూడా మారుతుంది. లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ కింద, విదేశీ చెల్లింపుల పరిమితి రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెరుగుతుంది.

# కాలిన నోట్లను బ్యాంకులో తీసుకుంటారా..

## క్యాష్ ఛేంజ్ చేసుకోవాలంటే ఏం చేయాలి..

: కొన్నిసార్లు ఊహించనివిధంగా అగ్నిప్రమాదాల సంభవించి ఇళ్లు, ఆఫీసుల్లో భద్రపరచుకున్న నోట్ల కట్టలు కాలిపోవచ్చు. ఒకటి రెండు అయితే ఎవరూ పెద్దగా పట్టించుకోరు. కానీ, పెద్ద మొత్తంలో నోట్ల కట్టలు కాలిపోతే అప్పుడేం చేయాలి.. సగం కాలిన నోట్ల కట్టలను బ్యాంకులో ఇస్తే మనకి తిరిగి క్యాష్ ఇస్తారా.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియారూల్స్ ఏం చెబుతున్నాయి. సగం కాలిన, పూర్తిగా డ్యామేజ్ అయిన నోట్లను బ్యాంకులో మార్చుకునే అవకాశం ఉంటుందా.. ఇటీవల ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి యశ్వంత్ వర్మ ఇంటి దగ్గర భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టలు కనిపించిన తర్వాత చాలామందిలో రేకెత్తిన ప్రశ్న ఇది. ప్రమాదం తర్వాత భారీ మొత్తంలో కాలిన



నోట్లు పోలీసుల చేతికి చిక్కడతో ఈ విషయం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక వీడియోల్లో నోట్లు పూర్తిగా బూడిదగా మారిపోవడాన్ని చూసి అంతా ఆశ్చర్యపోయారు. ఈ ఘటన తర్వాత మన దగ్గర పాతవి, చిరిగిన లేదా తగలబడిన నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవచ్చా? ఎంత వరకూ మార్చుకునే అవకాశముంది? అనే అనుమానాలు చాలామంది బుర్రలను తొలిచేస్తున్నాయి.

# ౨ మ్యాచ్ ల్లోనే ౬ వికెట్లతో పర్పుల్ క్యాప్

## సత్తా చాటుతున్న శార్దూల్ ఠాకూర్



శార్దూల్ ఠాకూర్.. ఈ సీజన్ లో ఈ పేరు టాక్ ఆఫ్ ద టౌన్ మాదిరిగా అయిపోయింది. నిజానికి గత ఐదు నెలలుగా తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు అనుభవించాడు. గోడకు కొట్టిన బంతిలా ఎగిసి, రివ్వున దూసుకొచ్చాడు. అభిమానులు ముద్దుగా లార్డ్ అని, మ్యాన్ ఆఫ్ గోల్డెన్ ఆర్మ్ అని శార్దూల్ ను పిలుచుకుంటారు. గతంలో కీలకదశలోతన వికెట్లు తీయడం, పరుగులు చేయడంతో ఆపేరు వచ్చింది. ప్రస్తుతం ఐపీఎల్లో అత్యంత విజయవంతమైన బౌలర్ గా నిలిచి, పర్పుల్ క్యాప్ హోల్డ్ చేస్తున్నాడు. అలాంటి ఆటగాడిని గత ఏడాది జరిగిన వేలంలో ఏ జట్టు కొనుగోలు చేయలేదంటే ఆశ్చర్యమే. ఆ తర్వాత రీప్లేస్ మెంట్ గా లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వచ్చి, ఏకంగా కెరీర్ బెస్ట్ ను కూడా నమోదు చేశాడు. తన జర్నీ వింటుంటునే స్ఫూర్తి దాయంకం. 33 ఏళ్ల శార్దూల్.. ఏడాదిన్నర కిందటి వరకు టీమిండియాలో రెగ్యులర్ ఆటగాడిగానే ఉండేవాడు. అయితే ఆ తర్వాత గాయాలు, ఫామ్ కోల్పోవడంతో జట్టులో నుంచి చోటు కోల్పోయాడు. డిసెంబర్ 2023 తర్వాత తను జాతీయ జట్టు తరపున ఆడలేదు. అయితే దేశవాళీల్లో మాత్రం క్రమం తప్పకుండా పాల్గొంటూ తన స్కిల్స్ ఇంప్రూవ్ చేసుకున్నాడు. కీలకదశలో వికెట్లు తీయడంతోపాటు బ్యాటర్ గా కూడా ధాటిగా ఆడగల సిసలైన ఆల్ రౌండర్ గా తన పట్టును మరింత పెంచుకున్నాడు.ఇక గతేడాది కచ్చితంగా శార్దూల్ ను ఐపీఎల్ జట్లు కొనుగోలు చేస్తాయని భావించినా, ఆఖరిని అతను అన్ సోల్డ్ గా మిగిలాడు. అయితే దేశవాళీ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ, రంజీట్రోఫీలో సత్తా చాటి అందరి ఫోకస్ లో పడ్డాడు. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ చేయనుండటంతో అతని గురించి కొన్ని ఫ్రాంచైజీలు ఆలోచించాయి. ఇక, ఈ దశలో కౌంటీలో ఆడటం కోసం ఎసెక్స్ తో ఆల్మోస్ట్ ఒప్పందం కుదుర్చుకునే దశలో శార్దూల్ కు అనుకోని ఆఫర్ వచ్చింది. లక్నో మెంటార్, దిగ్గజ పేసర్ జహీర్ ఖాన్.. ఫోన్ చేసి, లక్నో తరపున ఆడేందుకు సిద్ధంగా ఉండాలని, రీప్లేస్ మెంట్ గా తనను తీసుకుంటామని చెప్పాడు.

# ధోని వల్ల సీఎస్‌కే ఆటగాళ్లు ఇలా ఇబ్బంది పడుతున్నారు!



అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు


ఎంఎస్ ధోనికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అతని ఆట చూసేందుకు కొన్ని లక్షల మంది స్టేడియానికి వస్తుంటారు. తాజాగా ఐపీఎల్ 2025లో కూడా ధోని కోసమే స్టేడియానికి వస్తున్న వాళ్లు, టీవీల ముందు కూర్చుంటున్న వాళ్లు చాలా మందే ఉన్నారు. శుక్రవారం ఆర్సీబీతో సీఎస్‌కే చెపాక్ వేదికగా మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కి ముందు సీఎస్‌కే మాజీ ఆటగాడు అంబటి రాయుడు సంచలన వ్యాఖ్యలు చేశాడు. ధోని కారణంగా సీఎస్‌కే ఆటగాళ్లు చాలా ఇబ్బందికి గురి అవుతూ ఉంటారని, ఇది చాలా కాలంగా జరుగుతుందని, ఎవరూ దీని గురించి బహిరంగంగా చెప్పరని, కానీ, లోపల మాత్రం కుమిలిపోతుంటారంటూ రాయుడు పేర్కొన్నాడు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో వైరల్‌గా మారాయి. ధోని అంటే సీఎస్‌కే, సీఎస్‌కే అంటే ధోని అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ధోనిని చూసే 90 శాతం మంది సీఎస్‌కే టీమ్‌కు సపోర్ట్ చేస్తారు.




అతి ఆ ప్రేమ కొన్ని సందర్భాల్లో లైన్ దాటుతుందనే ఉద్దేశంతో రాయుడు ఈ వ్యాఖ్యలు చేశాడు. ఇటీవలె ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ధోని బ్యాటింగ్‌కు వచ్చాడు ఓ రెండు బంతులు ఎదుర్కొని, రన్స్ ఏమీ చేయకుండా నాటౌట్‌గా నిలిచాడు. మరో ఎండ్‌లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని, చివర్లో ఒక సిక్స్‌తో రచిన్ రవీంద్రా మ్యాచ్‌ను ముగించాడు. ఇది ధోని అభిమానులకు కోసం తెప్పించింది. చివర్లో ధోనికి స్ట్రైక్ ఇవ్వకుండా మ్యాచ్ ఎందుకు ముగించావ్ అంటూ రచిన్ రవీంద్రాను సీఎస్‌కే అభిమానులు తిట్టడం స్టార్ట్ చేశారు. ఇలాంటి వింత అనుభవాలు గతంలో చాలా మంది సీఎస్‌కే ఆటగాళ్లకు ఎదురైనట్లు రాయుడు పేర్కొన్నాడు. ధోని బ్యాటింగ్ చూసేందుకు అప్పటి వరకు ఆడుతున్న ఆటగాళ్లు అవుట్ అవ్వాలని కూడా సీఎస్‌కే అభిమానులు కోరుకుంటారు, అందుకోసం స్టేడియంలో గట్టిగా అరుస్తారు కూడా అంటే వెల్లడించాడు. ఇది చాలా ఇబ్బంది కరంగా ఉంటుందని అన్నాడు. అయితే.. ధోనిని వాళ్లు ఇంతలా ప్రేమించడంలో తప్పేమి లేదని, సీఎస్‌కే టీమ్‌ను నిర్మించడంలో ధోని ఎంతో కష్టపడ్డాడని, ఇన్నేళ్ల నుంచి సీఎస్‌కేను ఒక సక్సెస్‌ఫుల్ టీమ్‌గా తీర్చిదిద్దాడంటూ రాయుడు వెల్లడించాడు.

## పంత్ ను హగ్ చేసుకున్న లక్నో ఓనర్

ఐపీఎల్లో కొన్ని జట్లతోపాటు వాటి యజమానులు కూడా అభిమానుల మనసులో అలా ఉండిపోతారు. తమ జట్ల మ్యాచ్ లు జరుగుతున్న వేళ, వాటిని చూడటానికి వచ్చి, మీడియాలో ఎక్కువగా దర్శనమిస్తుంటారు. ముంబై ఇండియన్స్ ఓనర్లు నీతా, ఆకాశ్, అనంత్ అంబానీ, పంజాబ్ కింగ్స్ ప్రీతి జింటా, సన్ రైజర్స్ హైదరాబాద్ కావ్యా మారన్, కోల్కతా నైట్ రైడర్స్ షారూఖ్ ఖాన్ లతోపాటు లక్నో సూపర్ జెయింట్స్ ఓనర్ సంజీవ్ గోయెంకాలు తరుచూ మ్యాచ్ జరిగే స్టేడియాల్లో కనిపిస్తుంటారు. అయితే, సంజీవ్ గోయెంకాది మాత్రం కాస్త డిఫరెంట్ స్టైల్. తన జట్టు చెత్త ప్రదర్శన చేస్తే ఆటగాళ్లను మందలించడంలో ముందుంటాడు. గతంలో రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్ జట్టును హోల్డ్ చేసినప్పుడు ఎంఎస్ ధోనీని కెప్టెన్సీని నుంచి తప్పించి సంచలనం రేకెత్తించాడు. అలాగే గతేడాది అయితే సంజీవ్ వ్యవహారశైలిపై విమర్శలు ఎదురయ్యాయి. సన్



రైజర్స్ చేతిలో ఘోర పరాజయం ఎదురైనప్పుడు, మైదానంలోనే అప్పటి లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్ ను కడిగిపారేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. తాజాగా లక్నో తొలి మ్యాచ్ లో ఓడిపోవడంతో కెప్టెన్ రిషబ్ పంత్, కోచ్ జస్టిన్ లాంగర్ లకు తను క్లాస్ తీసుకున్న సీన్ కూడా వైరలయ్యాయి. అయితే గురువారం ఎస్ఆర్ హెచ్ పై లక్నో ఘన విజయం సాధించడంతో సంజీవ్ తనలోని మరో కోణాన్ని బయటకు తీశారు. లక్నో మ్యాచ్ గెలిచే పొజిషన్లో ఉండటంతో కెమెరాలన్నీ సంజీవ్ వైపే ఫోకస్ పెట్టాయి. ఆయన కూడా తన హావభావాలను ఏమీ దాచుకోలేదు. సంతోషంగా చిల్ అవుతూ కనిపించారు. ఇక మ్యాచ్ ముగిశాక, చిరునవ్వులు చిందిస్తూ, ఆటగాళ్లను అభినందించడానికి మైదానంలోకి ఉల్లాసంగా వచ్చారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 29 మార్చి 2025

# కొత్త లుక్స్‌తో హల్‌చల్ చేస్తున్న అనన్యపాండే





బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. గెహరాయియా, ఖో గయే హమ్ కహా, కంట్రోల్, కాల్ మీ బే వంటి ప్రాజెక్టులలో ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.

## ఇప్పట్లో ప్రభాస్ పెళ్లి లేనట్టే



సోషల్ మీడియాలోనూ ప్రభాస్ పెళ్లి గురించి రకరకాల పోస్టులు దర్శనమిచ్చాయి. వీటిని చూసిన చాలామంది ప్రభాస్ పెళ్లి వార్తలు నిజమేననుకున్నారు. అయితే వాటిలో ఎలాంటి నిజం లేదని తేలిపోయింది. ప్రభాస్ పెళ్లి వార్తలపై ఆయన టీమ్ స్వయంగా స్పందించింది. ఇలాంటి అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని అభిమానులకు విజ్ఞప్తి చేసింది. దీంతో ప్రభాస్ పెళ్లి వదంతులకు చెక్ పడినట్టైంది.

## వెంకటేశ్‌తో హరీశంకర్ సినిమా



ఇటీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించాడు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్. దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ చిత్రం పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఈ సినిమా ద్వారా వెంకటేష్ తన కెరీర్‌లో అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమా విజయంతో ఉత్సాహంగా ఉన్న ఈ స్టార్ హీరో, తన తదుపరి చిత్రాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెంకటేష్ వివిధ దర్శకుల నుంచి కథలు వినడంలో బిజీగా ఉన్నాడని సమాచారం. ఈ సందర్భంలోనే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కూడా ఓ కథను వెంకటేష్‌కు వినిపించినట్లు తెలుస్తోంది. ఈ కథ వెంకీకి నచ్చడమే కాకుండా, నిర్మాత సురేష్ బాబు కూడా దీన్ని ఆమోదించినట్లు వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌ను వెంకటేష్ ఖరారు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రం వెంకటేష్ కెరీర్‌లో 77వ సినిమాగా రానున్నట్లు సమాచారం.

# పూరీ జగన్నాథ్‌ను రిజెక్ట్ చేసిన హీరోయిన్

### ఆ తర్వాత సినిమాల కోసం ఎదురుచూపులు



టాలీవుడ్ ఇండస్ట్రీలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు పూరి జగన్నాథ్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన బద్రి సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. 2006లో మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాతో బాక్సాఫఈస్ వద్ద సంచలనం సృష్టించారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను రూపొందించి.. హీరోయిజం అంటే సరికొత్త అర్థం చెప్పారు. పూరి సినిమాలకు యూత్ లో మంచి క్రేజ్ ఉంటుంది. పూరి జగన్నాథ్ సినిమాల కోసం అభిమానులు, యూత్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. అలాంటి టాప్ డైరెక్టర్ సినిమాలో అవకాశం వస్తే నటించాలని ఎంతో మంది ఆర్టిస్టుల కల. కానీ ఓ హీరోయిన్ మాత్రం పూరి జగన్నాథ్ సినిమా నుంచి ఆఫర్ రిజెక్ట్ చేసిందట. మోడలింగ్ రోజుల్లో ఇండస్ట్రీ గురించి ఏమి తెలియదని.. అప్పుడే పూరి జగన్నాథ్ సినిమాలో ఛాన్స్ వచ్చిందని కానీ ఆ ప్రాజెక్ట్ చేయడానికి ఒప్పుకోలేదని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగు చిత్రపరిశ్రమలో ఒకప్పుడు టామ్ హీరోయిన్ ఆమె. స్టార్ హీరోల సరసన ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. పెళ్లి తర్వాత సైతం కెరీర్ లో రాణిస్తుంది రకుల్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్.. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లోనే మోడలింగ్ చేశానని.. ఆ సమయంలో తన ఫోటోస్ చూసి కన్నడ సినిమా నుంచి ఆఫర్ వచ్చిందని.. అప్పట్లో తనకు సౌత్ ఇండస్ట్రీ గురించి అంతగా తెలియదని చెప్పుకొచ్చింది. ఆ సినిమా వాళ్లు తన తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో గిల్లి సినిమాలో నటించానని.. సినిమా షూటింగ్ వల్ల చదువులో సమస్యలు వచ్చాయని.. ఫస్ట్ మూవీతోనే నటనకు మంచి గుర్తింపు వచ్చిందని చెప్పుకొచ్చింది.

## రూ.700 కోట్ల బడ్జెట్‌తో హృతిక్‌రోషన్ సినిమా



బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతు న్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకొచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు సమాచారం.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com